

2లో

## దివ్యాంగులు ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలి



# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

గురువారం 4 డిసెంబర్ 2025 | పేజీలు : 10




2లో


గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి రోజు 15 సర్పంచులకు గాను 16 నామినేషన్లు, 134 వార్డులకు గాను 21

# పక్కాగా నామినేషన్ల ప్రక్రియ

ఎన్నికల సంఘం నియమాలు తప్పనిసరిగా అమలు చేయాలి

సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్


2లో





# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా ,స్వేచ్ఛాయుత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు.

బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని కరీంనగర్, జగిత్యాల, సంగారెడ్డి, మెదక్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల పరిశీలకులు, పోలీస్ అధికారులతో ఎన్నికల నిర్వహణ సిద్దతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రాణి కుముదినిమాట్లాడుతూ, పంచాయితీ ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. మొదటి, రెండవ విడత నామినేషన్ల స్వీకరణ,దాఖలైన నామినేషన్ల గురించి, ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు,తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల సిబ్బంది కేటాయింపు, పోస్టల్ బ్యాలెట్, బ్యాలెట్ బాక్సులు, శాంతిభద్రతలు తదితర అంశాలపై సమీక్షించారు.

2లో

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

సంగారెడ్డి, డిసెంబర్ 03, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి : రెండవ విడత నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని, మూడవ విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను కూడా తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. గుర్తించిన సమస్యాత్మక గ్రామపంచాయతీ ఏరియా లపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విధాల అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ, జిల్లాలో పంచాయితీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మొదటి, రెండవ విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, మొదటి దశ నామినేషన్ల పరిశీలన కూడా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా, మండల స్థాయిలలో అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికలతో ముడిపడిన అంశాలపై వచ్చే ఫిర్యాదులను వెంటవెంటనే పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి, సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కోసం అవసరమైన ఏర్పాట్లు చేశామని వివరించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని ప్రక్రియలు కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ రాకేష్ , జెడ్పి సీఈవో జానకి రెడ్డి,నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలి

**అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలో కలెక్టర్ పి. ప్రావీణ్య**

సంగారెడ్డి, డిసెంబర్ 03, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- దివ్యాంగులు ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకుంటూ అన్ని రంగాలలో విజయాలను సాధించాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్లోని ఆడిటోరియంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ,దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని, అప్పుడే వారు అనుకున్నది సాధించగలుగుతారన్నారు. అన్ని రంగాలలో దివ్యాంగులు సమాజంలోని సకలాంగులకు ఏంతమాత్రం తీసిపోకుండా తమ ప్రతిభను చాటుతున్నారని పేర్కొన్నారు. దివ్యాంగులు సంతోషంగా సమాజానికి స్ఫూర్తిదాయకంగా ఉండాలని సూచించారు. దివ్యాంగుల కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.జిల్లాలో దివ్యాంగుల పిల్లల కోసం ఐఆర్సి సెంటర్ను ఏర్పాటు చేశామని, అన్ని వసతులతో తీర్చిదిద్దుతున్నామని వివరించారు. ఎస్హెచ్ఈ ద్వారా పీడబ్ల్యుడి గ్రూప్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. దివ్యాంగులకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారం అందిస్తామని అన్నారు.జిల్లా స్థాయి కమిటీ సమావేశం రెగ్యులర్గా ప్రతి క్వార్టర్ నిర్వహించేలా చర్యలు చేపట్టాలని డీ డబ్ల్యూఓ కు సూచించారు.అనంతరం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఆయా క్రీడలలో ప్రథమ స్థానంలో గెలుపొందిన విజేతలకు వెయ్యి రూపాయల చొప్పున నగదు బహుమతిని అందజేశారు.అంతకుముందు దివ్యాంగుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కలెక్టర్ చెప్పారు. డి డబ్ల్యు ఓ లలిత కుమారి, లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ సౌజన్య,సిడిపిఓలు,దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు ప్రవీణ్, జుబేదా, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, దివ్యాంగులు,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి రోజు

**15 సర్పంచులకు గాను 16 నామినేషన్లు, 134 వార్డులకు గాను21 .**

**ఎన్నికల అధికారి ఉమామహేశ్వరరావు**

కల్హేర్. 3. డిసెంబర్ ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండలం లోని పలు గ్రామపంచాయతీలకు. తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ ఎన్నికల మూడో దశ మొదటిరోజు. మండలంలోని 15 గ్రామపంచాయతీలో 16 నామినేషన్లు దాఖలు చేయడం జరిగింది. మండలంలోని 134 వార్డులలో 21 అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. మండల కేంద్రమైన కల్హేర్. కేంద్రంలో అలిగే నాగరాజ్ నామినేషన్ పత్రాలను దాఖలు చేయడం జరిగింది.మాసంపల్లి గ్రామ సర్పంచ్ కి నామినేషన్ వేస్తున్న అభ్యర్థులు తమ తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ అభ్యర్థులు తమ తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తు స్థానిక ఎస్సై రవి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

# పక్కాగా నామినేషన్ల ప్రక్రియ

## ఎన్నికల సంఘం నియమాలు తప్పనిసరిగా అమలు చేయాలి

**సాధారణ పరిశీలకులు భారతి లక్ష్మి నాయక్**

మెదక్ ( ప్రజాజ్యోతి) డిసెంబర్ 03: పక్కాగా నామినేషన్ల ప్రక్రియ చేపట్టాలని, ఎన్నికల సంఘం నియమాలను పాటించాలని సాధారణ పరిశీలకులు భారతి లక్ష్మి నాయక్ అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు భారతి లక్ష్మి నాయక్ బుధవారం నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. రామాయంపేట, నార్సింగ్ మండల కేంద్రాల్లోనీ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. నామినేషన్ కేంద్రం లో నామినేషన్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. రిజిస్టర్లు పరిశీలించారు. ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకుని ఎన్నికల సామాగ్రిని పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్ లను ఏ రోజుకు ఆ రోజు నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ, జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని సూచించారు.

# అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై దృష్టి సారించండి

## జహీరాబాద్ డిఎస్పి సైదా నాయక్



జహీరాబాద్, డిసెంబర్ 03( ప్రజా జ్యోతి న్యూస్ ) నియోజకవర్గం న్యాల్కల్ మండల పరిధిలో అత్యంత సమస్యాత్మక, సమస్యాత్మక గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగేలా పోలీస్ యంత్రాంగం మరింతగా అప్రమత్తమై దృష్టి సారించాలని జహీరాబాద్ డిఎస్పి సైదా నాయక్ ఆదేశించారు. బుధవారం న్యాల్ కల్ లోని నామినేషన్ కేంద్రాన్ని, ముంగి గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. స్థానిక సీఐ జక్కుల హనుమంతు, ఎస్సై సుజిత్ తో కలసి నామినేషన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పలు సౌకర్యాలను పరిశీలించారు. మండలంలో అత్యంత సమస్యాత్మక గ్రామాలైన ముంగి, డప్పూర్, మిర్జాపూర్ (ఎన్), టేకూర్.. సమస్యాత్మక గ్రామాలైన న్యాల్ కల్, చాల్కి బసంతపూర్, రేజింతల్, గుంజేటి, వడ్డీ గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలపై మరింతగా దృష్టి సారించాలని డిఎస్పి సూచించారు. ఈ నెల బుధవారం నుండి శుక్రవారం వరకు జరిగే నామినేషన్ కేంద్రాలు, ఈ నెల17న జరిగే పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీస్ భద్రతను ఏర్పాటు చేయనున్నట్లు డిఎస్పి తెలిపారు. ఎన్నికల నియమావళి అమల్లో ఉన్న కారణంగా పోటీ చేస్తున్న అభ్యర్థులు, అధికార, విపక్ష పార్టీ శ్రేణులు, నాయకులు, ఓటర్లు స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఎన్నికల అధికారులు, పోలీస్ సిబ్బందికి పూర్తిగా సహకరించాలని, లేనియెడల ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నేడే శ్రీ లలితా పరమేశ్వరీ దేవీ ఆలయంలో
# దత్తాత్రేయ జయంతి వేడుకలు
### ఆలయ వ్యవస్థాపకులు రవీంద్ర శర్మ



**తుప్రాన్ ప్రజాజ్యోతి డిసెంబర్ 03** శ్రీ గురు దత్త,శ్రీ దత్తాత్రేయ జయంతి ఉత్సవము శ్రీ లలితా పరమేశ్వరీ దేవీ ఆలయం వెంకటాపురం తూప్రాన్లో కొలువైన శ్రీ దత్తాత్రేయ స్వామి వారి జయంతి వేడుకలు గురువారం 04-12-2025 రోజున ఉదయం 10.00 గంటలకు శ్రీ లలితా పరమేశ్వరీ దేవీ ఆలయం వెంకటాపురంలో నిర్వహించ బడతాయని ఆలయ వ్యవస్థాపకులు రవీంద్ర శర్మ తెలిపారు.పూజ అనంతరం దత్త భిక్ష కార్యక్రమం నిర్వహించబడుతుందని,కావున భక్తులందరూ సకుటుంబ సపరివార సమేతంగా పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని అన్నారు.అదే విధంగా సాయంత్రం 6.00 గంటలకు తూప్రాన్ శ్రీ బాలాంజనేయ స్వామి వారి ఆలయం లో కొలువైన శ్రీ దత్తాత్రేయ స్వామి వారి జయంతి వేడుకలు నిర్వహించబడుతయాని,పూజ అనంతరం దత్త భిక్ష కార్యక్రమం నిర్వహించబడును.కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు.

## దత్త జయంతికి ముస్తాబైన మాణిక్ ప్రభు ఆలయం..



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిపెద్ద శంకరంపేటలోని శ్రీ మాణిక్య ప్రభు దేవాలయంలో ఈ నెల 4, 5 తేదీల్లో దత్త జయంతి మహోత్సవాలు జరిగనున్నాయి. ఆలయ కమిటీ తెలిపిన వివరాల ప్రకారం 4 న దత్త పౌర్ణమి సందర్భం గా ఉదయం ప్రత్యేక పూజలు, హోమాలు, తీర్థప్రసాదం, మధ్యాహ్నం 12 గంటలకు అన్నదానం నిర్వహించనున్నారు. సాయంత్రం 6 గంటలకు పల్లకి సేవ, తదుపరి దీపారాధన, రాత్రి 9 గంటలకు భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు.. శు క్రవారం మధ్యాహ్నం 12 గంటలకు దాతల సహకారంతో అన్నదాన ప్రసాద వితరణ చేయనున్నారు. భక్తులు, గ్రామ ప్రజలను మహోత్సవాల్లో పాల్గొనాలని ఆలయ కమిటీ కోరింది.





# ప్రజల సహకారంతోనే ప్రశాంత ఎన్నికలు సాధ్యం

### తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్



డిసెంబర్ 11 నుండి జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఓటరు సహకరించాలని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు. బుధవారం వెల్దుర్తి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు చెందిన ప్రజలను ఉద్దేశించి ఎన్నికల నియమాలపై సూచనలు చేశారు.ఎన్నికల సమయంలో ఎలాంటి అపశ్రుతులు, గొడవలు, వర్గపోర్లు చోటుచేసుకోకుండా గ్రామాల్లో సమైక్యతతో, శాంతి సహకారాలతో ఉండాలని డిఎస్పి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రక్రియను భంగపరిచే చర్యలు, అధికారులు విధులకు అడ్డంకులు కలిగించే పనులు జరిపితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.తిరిగి ఇలాంటి సంఘటనలు జరిగితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.అభ్యర్థులు మద్యం, డబ్బులు లేదా ప్రలోభాలతో ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని డిఎస్పి హామీ ఇచ్చారు.యువతను ప్రత్యేకంగా ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చిన్న గొడవకైనా కేసు నమోదు అయితే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు దూరమవుతాయని, ఆలోచించి నడుచుకోవాలని, సోషల్ మీడియాలో విద్వేషపూరిత పోస్టులు పెట్టరాదని, అలాంటి వారిపై ఇప్పటికే నిఘా ఉందని హెచ్చరించారు.

ఓటుహక్కు పవిత్రమైనదని, ప్రతి ఓటరు క్యూ లైన్‌ను పాటిస్తూ స్వేచ్ఛగా, భయపడకుండా ఓటు వేయాలని సూచించారు.ఎన్నికల సమయంలో శాంతి భద్రతలు కాపాడేందుకు ఇరు పార్టీల నాయకులు, గ్రామస్తులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని డిఎస్పి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐ రంగాకృష్ణ, ఎస్ఐ రాజు, ఎమ్మార్వో శ్రీనివాస్ స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దివ్యాంగులను ప్రేమతో చూడాలి: ఎంఈవో నాగారం శ్రీనివాస్



**సిర్గాపూర్ డిసెంబర్ 03(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో నాగారం శ్రీనివాస్ మాట్లాడుతూ... డిసెంబర్ 3 న దివ్యాంగుల దినోత్సవం జరుపుకోవాలని, వైకల్యం ఉన్న వారిని వికలాంగులు అనడం కంటే, దివ్యాంగులు అని పిలవడం మంచిదని సూచించారు, కేవలం వారి అవయవాలకు వైకల్యం ఉంటుంది కానీ వారి మేధాశక్తి కి కాదని పేర్కొన్నారు. ఎంతో మంది వైకల్యం ఉన్న వాళ్లు ఐఏఎస్,ఐపీయస్, డాక్టర్లుగా సమాజంలో ఎదిగి సేవలు అందిస్తున్నారని అన్నారు. వారికి సహృదయంతో చూడాలని హితవు పలికారు. అంతరం దివ్యాంగులకు బహుమతులు ప్రధానం చేశారు. మంచిగా చదువుకుని ప్రయోజకులు కావాలన్నారు. ఆయనతో పాటు ఫిజియో డాక్టర్ అన్నారావ్, లక్ష్మణ్ ఐసీ హెచ్ఎం, చంద్ర శేఖర్ ఐ.ఈ.ఆర్.టీ వరప్రకాష్ టీచర్, సీఆర్పి శివ కుమార్, స్వప్న ఎంఐఎస్, దివ్యాంగులు పాల్గొన్నారు.

# ప్రతిభకు వేదికగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

### మండల విద్యాధికారి సీతారాం

**వెల్దుర్తి ప్రజాజ్యోతి డిసెంబర్ 03:** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి సీతారాం,జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ రాజు, అసిస్టెంట్ స్టాటికల్ ఆఫీసర్ నవీన్ ముఖ్య అతిథులుగా హాజరై దివ్యాంగుల సాధికారత, సమాన అవకాశాల ప్రాధాన్యతపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.దివ్యాంగులు రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో ఎదగడానికి ప్రోత్సహించే లక్ష్యంతో ప్రతి సంవత్సరం ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. సమాజ అభివృద్ధిలో దివ్యాంగులను భాగస్వామ్యం చేయడం, వారికి హక్కులు మరియు అవకాశాలను కల్పించడం అందరి బాధ్యతగా పేర్కొన్నారు.కార్యక్రమంలో భాగంగా మండలంలోని విభిన్న ప్రతిభావంతులైన దివ్యాంగ విద్యార్థులకు ఆటలు, పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సాంబయ్య,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యం. సృజన, ప్రాథమిక పాఠశాల కోటకింద ప్రధానోపాధ్యాయురాలు రేణుక, ఐఈఆర్పి వరుణ్ రెడ్డి పాల్గొన్నారు.



## రాజగౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**కొల్చారం (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 03:** మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కరెంటు రాజా గౌడ్ తల్లి భాగమ్మ గత రెండు రోజుల క్రితం మృతి చెందిన విషయం తెలుసుకున్న నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి బుధవారం కొల్చారం గ్రామానికి చేరుకుని రాజగౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు. అధైర్య పడొద్దని భరోసా కల్పించారు. ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్ గుప్తా, మాజీ జడ్పీటీసీ సంతోష్, మాజీ ఎంపీపీ కాశినాథ్, నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్, దుర్గ ప్రసాద్ గౌడ్, ఆశన్న గారి అంజయ్య, భాస్కర్,నాగరాజు, పాంద్ర వెంకటేష్ , శేఖర్,యాదయ్య, సత్యనారాయణ,సహదేవ్,సత్యం కిష్టయ్య,తదితరులు ఉన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసిబి వలకు చిక్కిన వెల్దుర్తి మండల సర్వేయర్

### మెదక్ ఏసీబీ డీఎస్పీ సుదర్శన్



**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) డిసెంబర్ 3** వెల్దుర్తి మండలంలో అవినీతి మరోసారి వెలుగులోకి వచ్చింది. భూమి రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తానని రైతును వేధించి, లంచం తీసుకుంటుండగా మండల సర్వేయర్, ట్రేని సర్వేయర్ ఇద్దరూ ఎసిబి అధికారుల వలలో చిక్కారు. మెదక్ ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ వివరాల ప్రకారం ఒక రైతు రిజిస్ట్రేషన్‌కు అవసరమైన పత్రాల పరిశీలన, భూసర్వే ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తానని చెప్పి సర్వేయర్ శ్రీనివాస్, ట్రైని సర్వేయర్ శరత్ కుమార్ ?20,000 లంచం డిమాండ్ చేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో బాధిత రైతు ఎసిబిని ఆశ్రయించ గా, ఏసీబీ ఏర్పాటు చేసిన ఉచ్చు ఆపరేషన్‌లో సర్వేయర్‌ను లంచం స్వీకరిస్తుండగా పట్టుకున్నారు. పట్టుబడ్డ ఇద్దరినీ రిమాండ్ కి తరలిస్తున్నట్లు ఏసీబీ డిఎస్పి సుదర్శన్ తెలిపారు

## గ్రామ అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తా



**కొల్చారం (ప్రజాజ్యోతి) మెదక్, డిసెంబర్ 3 :** సర్పంచ్ గా ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని... పైతర గ్రామాన్ని ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి చేస్తానని బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి యాబన్న గారి రవితేజ రెడ్డి అన్నారు. మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న కొల్చారం మండలంలో బుధవారం గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి వచ్చి తొలి సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ లు భాను ప్రకాష్ రెడ్డి, మురళి గౌడ్, మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి, కిష్టారెడ్డి, సుధాకర్, షాదుల్లా, బోయిని అంజనేయులు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సీఐటీయూ రాష్ట్ర మహాసభల జయప్రదం కోసం జహీరాబాద్ లో 2కె రన్

### సిఐటియు రాష్ట్ర మహాసభల జయప్రదం కోసం 2కే రన్

### 7న సిఐటియు రాష్ట్ర మహాసభల బహిరంగ సభకు చలో మెదక్

### రాష్ట్ర మహాసభకు హాజరుకానున్న సీఐటీయూ జాతీయ నాయకత్వం



జహీరాబాద్, డిసెంబర్ 03( ప్రజా జ్యోతి న్యూస్ )సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) తెలంగాణ రాష్ట్ర ఐదవ మహాసభలు ఈనెల ఏడు నుంచి తొమ్మిది వరకు మెదక్ పట్టణంలో జరుగుతున్నాయని ఈ మహాసభలు జయప్రదం కోసం బుధవారం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా 2కె రన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్ మాట్లాడుతూ కార్మికుల హక్కులకు సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తున్న కార్మిక పోరాటాల సారథి సిఐటియు తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభల జయప్రదం కోసం ఇప్పటికే అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ, 7న నిర్వహించే బహిరంగ సభను, మహాసభలను జయప్రదం చేయాలని ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని, ఈ మహాసభలలో గత కార్యక్రమాలను సమీక్షించి భవిష్యత్తు ఉద్యమ కార్యక్రమమును రూపొందించడం జరుగుతుందని ఈ మహాసభలలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని 7న చలో మెదక్ లో పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని ఈ మహాసభలకు సిఐటియు అఖిలభారత నాయకత్వం పాల్గొంటారని జహీరాబాద్ ప్రాంతం నుండి కూడా కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నరేష్ మహేశ్వర్ నారాయణ బాలరాజ్ ఉమామహేశ్వర్ వంశీకృష్ణ పులేందర్ సాయి గౌడ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం





### మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలలో కోహిరు మండల విద్యాధికారి మొహమ్మద్ జాకీర్ హుస్సేన్

**జహీరాబాద్, డిసెంబర్ 03( ప్రజా జ్యోతి న్యూస్)** బుధవారం కోహిర్ మండల వనరుల కేంద్రం ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలలో కోహిరు మండల విద్యాధికారి మొహమ్మద్ జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రధానోపాధ్యాయులు గవర్నమెంట్ హై స్కూల్ కోహిర్ ఆర్ శారద హాజరైనారు. ఈ కార్యక్రమం లో ప్రత్యేక అవసరాల పిల్లలకు ఆట పోటీలు నిర్వహించడం జరిగింది అదేవిధంగా గెలిచిన వాళ్లకు బహుమతులు అందించడం జరిగింది. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ఉన్న తల్లిదండ్రులు కూడా ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. తల్లిదండ్రులను కూడా విద్యాశాఖ పక్షన ఘనంగా సన్మానం చేయడం జరిగింది. మండల విద్యాధికారి మహ్మద్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరమైన పిల్లలకు ప్రభుత్వం తరఫునుండి ఎటువంటి స్కీమ్స్ ఉన్న వాళ్లకు ఏమైనా బెనిఫిట్స్ ఉన్నా అన్ని అందిస్తారని తల్లిదండ్రులకు హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా తల్లిదండ్రులకు ఏదైనా సహాయం సలహాలు కావాలంటే కూడా తన వద్ద వచ్చి సలహాలు తీసుకోవాలని తెలియ జేయడం అయినది. ముఖ్య అతిథి శారద ప్రధానోపాధ్యాయులు గవర్నమెంట్ హై స్కూల్ మాట్లాడుతూ తల్లిదండ్రులని మంచిగా పోషించిన తల్లిదండ్రులని అభినందన అభినందించటం జరిగింది. మేడమ్ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇలాంటి పిల్లల పెంపకం తల్లి దండ్రులకి ఒక వరం లాంటిదని, వారికీ చేసిన సేవ స్వర్గానికి దారి చూపెడుతుందని తల్లిదండ్రులని కొని యాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మహమ్మద్ జాకీర్ హుస్సేన్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఆర్ శారద, బాలికల ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు తులసి, ఐఇఆర్ పి సెంటర్ స్పెషల్ ఇంచార్జ్ టీచర్ పండరి, ప్రాథమిక బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, ప్రాథమిక పాఠశాల బాలుర ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు సాయి తేజ, ఉపాధ్యాయులు ప్రసన్న, అబ్దుల్ అఖిల్, ఎమ్మార్సీ సిబ్బంది భానుశ్రీ, స్వరాజ్, యాదయ్య విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.




## గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దే సంగారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**నారాయణఖేడ్ డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి)** సంగారెడ్డి జిల్లా మనూర్ మండలం లోని బోరంచ గ్రామానికి చెందిన యువ నాయకుడు సంగారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ నాయకులు గుఱ్ఱపు మచ్చేందర్ బోరంచ గ్రామ ప్రజ ఓటర్లకు బుధవారం విన్నవించారు. అనంతరం నామినేషన్ వేసిన బోరంచ సర్పంచ్ అభ్యర్థి సంగారెడ్డి తరపున నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సంగారెడ్డి గ్రామస్తులందరూ ఆదరించి అభివృద్ధి కోసం తనకు ఓటు వేయాలని కోరారు. తమను గెలిపిస్తే అభివృద్ధిని స్వాగతించినట్టేనని ఓటర్లను కలిసి కోరారు. అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, బోరంచ గ్రామానికి గ్రామ సీనియర్ నాయకులు యువకులు గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.

## రాజకీయ అనుభవాల అభ్యర్థి సిద్ధరాం రెడ్డి

### రామాయంపేట మండల వైస్ ఎంపీపీ గా సుపరిచితుడు,,,,



**రామాయంపేట ప్రజా జ్యోతి డిసెంబర్ 3** డి ధర్మారం గ్రామంలోనే కాకుండా రామాయంపేట మండల స్థాయిలో జిల్లా స్థాయిలో కూడా రాజకీయ అనుభవాలు సుపరిచితుడు సిద్ధరాం రెడ్డి గతం నుంచి కూడా ఒకే పార్టీ తన పరపతిని కాపాడుకుంటూ అందరి దృష్టిలో అజాతశత్రువుగా ఉంటున్నాడని ధర్మారం ప్రజల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అందించిన ఘనత అతనిదని ప్రజల్లో ప్రజల్లో సదా అభిప్రాయం కలిగి ఉన్న నాయకుడు. ధర్మారం గ్రామం గతంలో నచ్చలేదు ప్రభావిత ప్రాంతంగా కొనసాగడమే కాకుండా పీపుల్స్ వార్ సిపి వర్గాల పోరాటంలో ఈ గ్రామంలో హత్యలకు దారి తీసింది సిపి దళాలు ఈ గ్రామంలో అనేక మందికి కమ్యూనిస్టు భావాలను కలగజేసింది కానీ కాలక్రమేనా తెలుగుదేశం రావడంతో దాని ప్రభావం ధర్మారం గ్రామం పై చూపిందిరాజకీయ చైతన్యానికి ప్రజాస్వామ్యపద్యంగా ఎన్నికల్లో గ్రామం ముందుకు వెళు తున్నది. తెలంగాణ వాదం కూడా డి ధర్మారం ప్రజల రాజకీయ చైతన్యానికి బాట వేసిందని చెప్పవచ్చు ఇప్పుడు ఓసి జనరల్ గా సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరుస్తున్న సిద్ధారామిరెడ్డి తోపాటు శ్రీనివాస్ గౌడ్ రంగంలో సంతోష్ రెడ్డి పోటీలో ఉన్నారు సిద్ధరామ్ రెడ్డి మాత్రం తాను ఇంతకుముందు చేసిన అభివృద్ధి పనులు ప్రజల్లో మమేకమై వారి అవసర మైన పనులను తాను సహకరించి పూర్తిచేసినట్లు.తెలిపారు.. దొంగల ధర్మారం ప్రజల ఆశీర్వాదంతో తాను సర్పంచ్ గా ఎన్నిక కావడం ఖాయమని ఆయన తెలుపుతున్నాడు.

## సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు

### ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి




పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిసోషల్ మీడియా ద్వారా సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని పెద్ద శంకరంపేట్ ఎస్సై ప్రవీణ్ రెడ్డి అన్నారు.

బుధవారం పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇతరుల మనో భావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు, వీడియోలు, ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాట్సాప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించవద్దన్నారు.

**ఏదైనా వర్గాన్ని కించపరిచేలా తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం..**

షేర్ చేయడం నేరంగా పరిగణించ బడుతుందని అన్నారు. ఏ గ్రూపులోనైనా ఇలాంటి పోస్టులు షేర్ అయితే, ఆ గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యుడిగా పరిగణిస్తామని తెలిపారు.ఇలాంటి చర్యలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. అనుచిత పోస్ట్ లు ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడతాయని పెర్కొన్నారు. అందువలన సామాజిక మాధ్యమాలను సమాజానికి మంచిని చేకూర్చే విధంగా మాత్రమే ఉపయోగించు కోవాలని, నిబంధనలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

### పురస్కరించుకొని స్థానిక శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాల




జహీరాబాద్, డిసెంబర్ 03( ప్రజా జ్యోతి న్యూస్ )అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాలలో వికలాంగుల దినోత్సవం ఘనంగా జరుపు కున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు మారెల్లి వెంకటయ్యను పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించడం జరిగింది. తదుపరి వారు మాట్లాడుతూ నాలాంటి వికలాంగులు అధైర్య పడకుండా మీరు ఎంచుకున్న లక్ష్యాల వైపు అడుగులు వేయాలని ఆత్మస్థైర్యంతో ఉండా లని అప్పుడు అన్ని సాధించవచ్చు అని పేర్కొన్నారు. తరువాత పాఠశాలలో ఉన్నటు వంటి వికలాంగుల విద్యార్థులకు నోటు పుస్తకములు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ నాగలక్ష్మి శివ శంకర్ నరసింహులు మాణిక్యమ్మ సువర్ణ రాజేశ్వరి అనిత స్వరూప మందాకిని సోని మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచార ఖర్చులను పకడ్బందీగా నమోదు చేయాలి

**వ్యయ పరిశీలకుల తనిఖీకి అభ్యర్థులు/ వారి ప్రతినిధులు ఆయా తేదీలలో ప్రచార ఖర్చుల పూర్తి రికార్డులతో హాజరు కావాలి**

**జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్**



సంగారెడ్డి, డిసెంబర్ 03, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- ఎన్నికల ప్రచార ఖర్చులను పోటీచేసే అభ్యర్థులు పకడ్బందీగా, స్పష్టంగా నమోదు చేయాలనీ జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్ సూచించారు.

ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అభ్యర్థులు లేదా వారి ప్రతినిధులు పూర్తి ఖర్చుల రికార్డులతో వ్యయ పరిశీలకుల పరిశీలనకు మూడుసార్లు హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు.

2011 జనాభా లెక్కల మేరకు 5 వేలకు పైగా జనాభా గల గ్రామపంచాయతీ లలో సర్పంచి అభ్యర్థి గరిష్ట వ్యయపరిమితి రెండు లక్షల 50 వేలు కాగా, వార్డు మెంబర్లకు 50 వేల వ్యయ పరిమితి గలదని తెలిపారు.

5 వేల లోపు జనాభా గల గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థికి గరిష్ట వ్యయ పరిమితి 1.5 లక్షలు, వార్డ్ మెంబర్ కు 30 వేలు మాత్రమేనని తెలిపారు.

పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రచార నిమిత్తం ఉపయోగించే వాహనాలకు స్థానిక తహసిల్దార్ దగ్గర అనుమతి పొందాలని తెలిపారు. అనుమతి లేకుండా వినియోగించినట్లయితే ఎన్నికల నియమ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

ఎన్నికలలో ఖర్చు చేసే ప్రచార ఖర్చులకు సంబంధించి ప్రతి పైసాను తమ ఖర్చుల ఖాతాలో చూపించాలని చెప్పారు.

మొదటి విడత ఎన్నికలు జరుగుతున్న సంగారెడ్డి, కంది కొండాపూర్ ,సదాశివపేట పటాన్చెరు, గుమ్మడిదల, హత్నూర మండలాలకు సంబంధించి డిసెంబర్ 4 న మొదటి విడత, డిసెంబర్ 6న రెండవ విడత, డిసెంబర్ 9న మూడవ విడత గా మూడుసార్లు అభ్యర్థుల ఖర్చుల లెక్కలను పరిశీలిస్తారని, ఆయా తేదీలలో సంబంధిత మండల పరిషత్ అధికారి కార్యాలయంలో ఉదయం 10 నుండి 5 గంటల మధ్య పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల వ్యయ పరిశీలనకు హాజరుకాని అభ్యర్థికి నోటీసులు జారీ చేయడం జరుగుతుందన్నారు. నోటీసులకు సరియైన సంజాయిషీ లేనట్లయితే ఎన్నికల నియమ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అభ్యర్థులు లేదా వారి ప్రతినిధులు ఎన్నికల ఖాతా నిర్వహణ రిజిస్టర్లు సంబంధిత డాక్యుమెంట్లతో పరిశీలకుల ముందు ఆయా తేదీలలో తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు.



## భక్తితోనే జ్ఞాన జ్యోతి పెరుగుతుంది

**నారాయణఖేడ్ డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా నగల్ గిద్ద మండల్** గుడూర్ గ్రామానికి చెందిన సుప్రీం కోర్టు న్యాయవాది ఉదయ్ సాగర్ స్వగృహం సంగారెడ్డి లో అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొని ఆశీస్సులు పొందిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే సోదరులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. భక్తితోనే జ్ఞాన జ్యోతి పెరుగుతుందని, అయ్యప్ప స్వామి దీక్షతో ముక్తి లభిస్తుందఅన్నారు. నారాయణఖేడ్ ప్రాంత ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అయ్యప్ప స్వామి వారి చల్లని ఆశీస్సులు అందరిపైనా ఉండాలని కోరారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంగన్న న్యాయవాది,బీ రాజు నాయకులు పాల్గొన్నారు.

## ఐక్యమై పోరాడుతాం జర్నలిస్టుల సమస్యలు సాధించుకుంటాం



**నారాయణఖేడ్ డిసెంబర్ 3( ప్రజా జ్యోతి)** నారాయణఖేడ్ నియోజకవర్గ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం డబ్లు జె. ఐజేయు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం తెలంగాణ రాజధాని హైదరాబాద్ లోని పౌర సమాచార కమిషనర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన జర్నలిస్టుల మహా ధర్నాకు నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ఖేడ్, వివిధ మండలాల నుండి పలువురు జర్నలిస్టులు పాల్గొనడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో నారాయణఖేడ్ నుండి వేంకన్న, రాములు, రాహుఫ్, కాశినాథ్, రాజు, భారీగా పాత్రికేయులు పాల్గొన్నారు.

## అదృశ్యమైన యువకుడు బావిలో శవమై తేలిన ఘటన



**సిర్గాపూర్ డిసెంబర్ 03(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని పొట్పల్లి గ్రామ శివారులో చోటు చేసుకుంది. మండల పరిధిలోని వాసర్ కు చెందిన దత్తురావు(36) అక్టోబర్ 23 న కంగ్టి మండలం నాగన్ పల్లి గ్రామానికి మేన మామ ఇంటికి వెళ్లానని చెప్పి వెళ్ళాడు. అయితే తిరిగి రాలేదు. ఎంత వెతికిన ఆచూకీ తెలియలేదు. దాంతో ఆయన తల్లి పద్మావతి తన కుమారుడు కనిపించడం లేదని ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిర్గాపూర్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. అయితే పొట్పల్లి గ్రామ శివారులోని లక్ష్మారెడ్డి బావిలో బుధవారం నాడు మేకల కాపర్లు శవాన్ని చూసి, స్థానికుల సిర్గాపూర్ పోలీసులకు సమాచారం తెలిపారు. దాంతో సిర్గాపూర్ ఎస్సై మహేష్ శవాన్ని వెలికి తీయించి శవాన్ని పంచనామా జరిపి అంత్యక్రియలు చేసినట్లు ఎస్సై మహేష్ తెలిపారు. అయితే ఆయన ఆత్మహత్యకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్సై మహేష్ తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై... సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు

### ఖేడ్ డి ఎస్ పి వెంకట్ రెడ్డి

**నారాయణఖేడ్ డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి)** సోషల్ మీడియా ద్వారా సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని నారాయణఖేడ్ డి ఎస్ పి వెంకట్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.... ఇతరుల మనో భావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు, వీడియోలు, ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాట్సాప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించవద్దన్నారు. ఏదైనా వర్గాన్ని కించపరిచేలా తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం.. షేర్ చేయడం నేరంగా పరిగణించబడుతుందని అన్నారు. ఏ గ్రూపులోనైనా ఇలాంటి పోస్టులు షేర్ అయితే, ఆ గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యుడిగా పరిగణిస్తామని తెలిపారు.



ఇలాంటి చర్యలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. అనుచిత పోస్ట్ లు ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడతాయని పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాలను సమాజానికి మంచిని చేకూర్చే విధంగా మాత్రమే ఉపయోగించుకోవాలని, నిబంధనలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డి ఎస్ పి వెంకట్ రెడ్డి హెచ్చరించారు.

## వికలాంగులను అవమానిస్తే చర్యలు: జడ్జ్



**నర్సాపూర్/శివంపేట (ప్రజాజ్యోతి)** వికలాంగుల పట్ల ఎవరైనా అవమానకరంగా ప్రవర్తించిన, ఇబ్బందులకు గురిచేసిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జ్ హేమలత హెచ్చరించారు. బుధవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని మగ్గంపూర్ గ్రామంలో గల బేతాని సంరక్షణ ఆశ్రమంలో నిర్వహించిన వికలాంగుల దినోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ఆశ్రమంలోని వికలాంగులతో కలిసి కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా వారిని ఆత్మీయంగా పలకరించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. జడ్జ్ మాట్లాడుతూ.. వికలాంగుల పట్ల ప్రతి ఒక్కరు సహాయ హృదయం కలిగి ఉండాలని చెప్పారు. అంగవైకల్యం శరీరానికి మాత్రమేనని, మనకు కాదని ఉద్ఘాటించారు. వారిపట్ల అవహేళనగా ప్రవర్తిస్తే చట్టరీత్యా బాధ్యులవుతారని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీస్ న్యాయవాది స్వరూప రాణి ,ఆశ్రమ నిర్వాహకులు పాస్టర్ సెబాస్టిన్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ కి పూర్వ వైభవం తెస్తాం



**నారాయణఖేడ్ డిసెంబర్ 3 ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం అంత్వార్ గ్రామ మాజీ సర్పంచ్ సిద్దయ్య స్వామి, అనుచరులు నర్సింలు, నగేష్ వారితోపాటు సుమారు 50 మంది బిజెపి పార్టీని వీడి మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ....స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ కి పూర్వ వైభవం తెస్తాం అని స్థానిక సంస్థల్లోబి ఆర్ ఎస్ పార్టీ డంకా మోగిస్తాం అన్నారు. బీజేపీ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోని చేరిన మాజీ సర్పంచ్ సిద్దయ్య స్వామి బృందానికి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సల్మాన్, గ్రామ పార్టీ అధ్యక్షులు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కు భారీ షాక్

**కొల్చారం (ప్రజాజ్యోతి)డిసెంబర్ 03:** కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు బి ఆర్ ఎస్ లో చేరగా కాంగ్రెస్ కు భారీ షాక్ తగిలింది. బుధవారం నర్సాపూర్ శాసనసభ్యులు వాకిటి సునీతా లక్ష్మారెడ్డి సమక్షంలో అప్పాజీపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీలో భారీ ఎత్తున చేరికలు.కన్నెబోయిన ధనరాజ్. చలం యాదగిరి. చింతల రాములు, పిచ్చకుంట్ల నర్సింలు. సొసైటీ



డైరెక్టర్.తిమ్మక్పల్లి గోపాల్. చలం మల్లేశం. కన్నెబోయిన నర్సింలు. కన్నెబోయిన షేకులు. చింతల సిద్ద రాములు. చింతల యాదగిరి. కనిబోయిన బిక్షపతి. పిచ్చకుంట్ల ఆగమయ్య. చింతకింది బిక్షపతి. చింతల భూమయ్య. చింతల బాలయ్య. చలం షేకులు. పిచ్చకుంట్ల యాదగిరి. కన్నెబోయిన వేణు. చలం అజయ్. తిమ్మక్కపల్లి దుర్గాప్రసాద్. జోగు రాజశేఖర్ తదితరులు చేరారు.

# రోడ్డు మరమ్మతుకు నోచుకోక ఆందోళన





## రామ్ సింగ్ తండా వాసులు

నర్సాపూర్ (ప్రజాజ్యోతి) గత నాలుగు నెలల క్రితం భారీ వర్షాల కారణంగా ధ్వంసమైన రోడ్డును ఇప్పటికీ పట్టించుకోకపోవడంపై నర్సాపూర్ మండలం, ఖాజీపేట గ్రామపంచాయతీ పరిధిలోని రామ్ సింగ్ తండా వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ బుధవారం రోడ్డుపై ఆందోళన చేపట్టారు. అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ నిరసన వ్యక్తం చేశారు.

**అత్యవసరానికి అంబులెన్స్ రాలేని దుస్థితి**

నాలుగు నెలల క్రితం వర్షాల ధాటికి తండాకు వెళ్లే రోడ్డు పూర్తిగా కొట్టుకుపోయింది. అప్పటి నుంచి రాకపోకలకు పూర్తిగా అంతరాయం ఏర్పడింది. సక్రమమైన రోడ్డు సౌకర్యం లేకపోవడం వల్ల నిత్యం రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో, రోగులను ఆసుపత్రికి తరలించడానికి అంబులెన్సులు కూడా తండాలోకి రాలేని పరిస్థితి నెలకొందని తండావాసులు ఆవేదన వ్యక్తం చేశారు.

మాట మరిచి, తుంగలో తొక్కిఎన్నికల సమయంలో ఓట్ల కోసం గ్రామానికి, తండాలకు వచ్చిన నాయకులు, రోడ్లు, గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కానీ గెలిచాక మా మాటలను, మా అవస్థలను పూర్తిగా తుంగలో తొక్కేసారంటు తండా వాసులు మండిపడ్డారు.

**రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి**

రోడ్డు మరమ్మతుల గురించి అధికారులకు పలుమార్లు విన్నవించినా వారు కనీసం పట్టించుకున్న పాపాన పోలేరని తండావాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులు తమ గోడును గుర్తించి, రోడ్డు మరమ్మతులు చేయించి రవాణా సౌకర్యం కల్పించాలని రామ్ సింగ్ తండా వాసులు ప్రభుత్వాన్ని కోరారు.

# కల్హ్ ర్ 'రోడ్డు వేయకుంటే ఎన్నికలలో. ఓటు హక్కు వినియోగించుకోవాలా? లేకనోటా ఉపయోగించుకోవాల?బహిష్కరించాలా?' చర్చించుకుంటున్న మండలప్రజలు





**కల్హ్ ర్. 3. డిసెంబర్ ప్రజా జ్యోతి**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ లోని దాదాపు 15 నుంచి 20 గ్రామాలలో గత 15 సంవత్సరాల నుంచి టిఆర్ఎస్ ప్రభుత్వం గానీ నేటి ప్రభుత్వం గానీ మా యొక్క కష్టాల కడలి తీరం వంటి ప్రయాణ సౌకర్యాన్ని కష్టాల నష్టలతో సాగుతుంది. ఎన్నోసార్లు గత బి. ఆర్. ఎస్.ఎమ్మెల్యేకి ప్రస్తుత ఎమ్మెల్యే కి ఎన్నో ఫిర్యాదులు ఎన్నో పత్రికలలో వార్తలు. ఎన్నో యూట్యూబ్ ఛానల్ టీవీ ఛానల్ లో ఎన్నోసార్లు విజ్ఞప్తులు చెడిపోయిన రోడ్ యొక్క కష్టాల గురించి జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదులు.ఎమ్మెల్యే గారికి ఫిర్యాదు వచ్చిన మంచి జరుగుతుంది ఆశలు సన్నగిల్లాయి. పత్రికల ప్రకటన కొరకు పనికి వచ్చే టెండర్లు కోట్లల్లో కనిపించిన ఆచరణలో లేదు. మాసాన్నపల్లి నుంచి సిర్గాపూర్ వరకు మండల కేంద్రమైన కల్హేరు నుంచి పిట్లం వరకు గుంతలమయంతో నిండుకున్న రోడ్డు ఎన్నో ప్రమాదాలకు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అత్యవసర ప్రభుత్వ ట108ఊవాహనంలో ఎన్నో కాన్పులు జరిగిన సంఘటనలు ఉన్నాయి. అత్యవసర ప్రమాద సమయాలలో అత్యవసర చికిత్స కొరకు చెడిన రహదారి వలన.రోడ్డు మధ్యలోనే ప్రాణాలు కోల్పోయిన చాలా సందర్భాలు ఉన్నాయి. మంచి చెడు కష్టాల అనుభవిస్తున్న కల్హేర్ మరియు సిర్గాపూర్ మండలాలకు చెందిన ప్రజలు రోడ్డు చెడిపోవడం వల్ల పలు రకముల కష్టనష్టాలు అనుభవిస్తున్నారు. కల్హ్ ర్ కేంద్రానికి రోడ్డు బాగు చేయకుంటే తాము స్థానిక సంస్థల ఎన్నికలు. పాల్గొనాలా? వద్దా? బహిష్కరించాలా? స్థానిక ప్రజలు తేల్చి చెప్పారు. మండల పరిధిలోని మాసాన్నపల్లి మహదేవ్ పల్లి. కల్హ్ ర్. మార్థి. ఖాజాపూర్ రాపర్తి మిరా?న్పేట్. పో మ్య నాయక్ ఇలా ఎన్నో గ్రామాలకు రోడ్లు చెడి అధ్వానంగా మారినాయి.చెడిన రోడ్లకు సహాయంగా గత వర్షం గత కాలంలో కురిసిన వర్షాలకు మరింత తోడు కావడంతో పూర్తిగా చెడిపోయి నడవడానికి సహకరించని రోడ్లు మారాయి వాహనాలు అయితే ఎంత నరకం అందిస్తున్నాయి చెడిన రోడ్లపై ప్రయాణం చేసే వాళ్లకు తెలుసు. కావున నీటికైనా ప్రజా ప్రతినిధులు. ప్రభుత్వ అధికారులు. రోడ్డు బాగు చేయడానికి సహకరించగలరని మనవి.ప్రధాన రహదారి రెండు వరుసలుగా మార్చాలని గ్రామాలకు చెందిన ప్రజలు. పలు రాజకీయ నాయకులకు స్థానిక యువత యువకులు ప్రజలు స్వేచ్ఛ పరంగా డిమాండ్ చేస్తున్నారు .